ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 16.04.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలో ఆస్ట్రియా ఛాన్సలర్ డాక్టర్ క్రిస్టియన్ స్టాకర్‌తో చర్చలు జరుపుతున్నారు.

2. ఈరోజు నుంచి జరుగుతున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్లు సహా మూడు బిల్లులపై చర్చ జరగుతోంది.

3. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు ముంబైలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ జట్టు, పంజాబ్ కింగ్స్ జట్టుతో తలపడుతుంది.

**PM AUSTRIA (EARLY)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం న్యూఢిల్లీలో ఆస్ట్రియా ఛాన్సలర్ డాక్టర్ క్రిస్టియన్ స్టాకర్‌తో చర్చలు జరుపుతున్నారు. ఈ సమావేశంలో ఇరువురు నేతలు వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంతో పాటు ప్రాంతీయ ప్రపంచ అంశాలపై చర్చిస్తున్నారు. అంతకుముందు స్టాకర్ ఆయన భార్య గెర్డా స్టాకర్ లెగెన్‌స్టెయిన్ రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఛాన్సలర్ స్టాకర్‌కు ఇది భారత్ లో మొదటి పర్యటన, అలాగే ఆసియాలో జరుపుతున్న తొలి అధికారిక పర్యటన కూడా ఇదే. భారత్, ఆస్ట్రియా దేశాలు ఉమ్మడి ప్రజాస్వామ్య విలువల ప్రాతిపదికన స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉన్నాయని, జూలై 2024లో ప్రధానమంత్రి మోదీ ఆస్ట్రియా పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరిచిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**PM - SPECIAL SESSION**

మహిళా సాధికారత దిశగా దేశం ఒక చారిత్రాత్మక అడుగు వేసేందుకు సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఒక సంస్కృత సుభాషితాన్ని పంచుకుంటూ, దేశంలోని తల్లులు, సోదరీమణుల పట్ల గౌరవం అంటే అది దేశానికి ఇచ్చే గౌరవమేనని, ఇదే స్ఫూర్తితో దేశం ఈ దిశగా దృఢ నిశ్చయంతో ముందుకు సాగుతోందని సోషల్ మీడియా పోస్ట్ లో పేర్కొన్నారు.

**NSD**

**PRESIDENT - WARDHA**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మహారాష్ట్రలోని వార్ధాలో ఉన్న సేవాగ్రామ్ ఆశ్రమాన్ని సందర్శిస్తారు. మహాత్మా గాంధీ 1936 నుండి 1948 వరకు సేవాగ్రామ్ ఆశ్రమంలోనే నివసించారు.స్వాతంత్ర్య పోరాట కాలంలో తన కార్యకలాపాలన్నింటినీ ఈ ఆశ్రమం నుండే నిర్వహించారు. అనంతరం, రాష్ట్రపతి ముర్ము వార్ధాలోని మహాత్మా గాంధీ అంతర్జాతీయ హిందీ విశ్వవిద్యాలయం 6వ స్నాతకోత్సవ వేడుకలో ప్రసంగించనున్నారు.

**NSD**

**LS WOMEN’S RESERVATION**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. లోక్‌సభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘువాల్ రాజ్యాంగ 131వ సవరణ బిల్లు 2026, నియోజకవర్గాల పునర్విభజన బిల్లు 2026లను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించారు. హోం మంత్రి అమిత్ షా కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు 2026ను సభలో ప్రవేశపెట్టారు.

కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ ఈ బిల్లులను వ్యతిరేకించారు. ఈ బిల్లులు దేశ సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీస్తాయని ఆరోపించారు. దీనిపై హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. బిల్లు ప్రవేశపెట్టే సమయంలో కేవలం సాంకేతిక అభ్యంతరాలు మాత్రమే లేవనెత్తాలని, బిల్లులోని అంశాల గురించి మాట్లాడకూడదని బదులిచ్చారు.

సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. ఇంత హడావుడిగా ఈ బిల్లులను తీసుకురావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు, ముందుగా జనగణన నిర్వహించాలని కోరారు. మహిళా రిజర్వేషన్లను భవిష్యత్తులో జరిగే నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టడాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కాకోలి ఘోష్ దస్తీదార్ వ్యతిరేకించారు. దీనికి సమాధానంగా అమిత్ షా.. ఇప్పటికే జనగణన ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు.

**S/B - AMIT SHAH**

అంతకుముందు, సభ ప్రారంభం కాగానే దిగ్గజ గాయని ఆశా భోస్లే మృతికి లోక్‌సభ ఘనంగా నివాళులర్పించింది. ఏడు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె ప్రస్థానం భారతీయ సినిమా సంగీతానికి వెలకట్టలేని సహకారం అందించిందని స్పీకర్ ఓం బిర్లా కొనియాడారు.

**NSD**

**WOMEN'S RESERVATION BILL**

మనదేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళా శక్తిని నిర్ధారిస్తుందని, కొత్త పార్లమెంటుకు ఇది ఒక చారిత్రాత్మక క్షణమని రాజ్యసభలో బీజేపీ ఎంపీ మేధా కులకర్ణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ, దేశమంతా, మహిళా లోకమంతా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నారని అన్నారు. మరో బీజేపీ ఎంపీ సంధ్యా రాయ్ మాట్లాడుతూ, దేశంలో మహిళా సాధికారతకు ఇది ఒక చారిత్రాత్మక రోజని కొనియాడారు. 2029 ఎన్నికల్లో దేశంలోని నారీ శక్తికి ప్రాతినిధ్యం వహించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని మాతృశక్తి తరపున ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

**BYTE- SANDHYA RAY**

కాగా సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ రేపటికి వాయిదా పడింది.

**NSD**

## KURNOOL ROAD ACCIDENT

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా చిలకలడోణ గ్రామం సమీపంలో ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మహిళలు, ఒక చిన్నారి, సహా మొత్తం ఎనిమిది మంది యాత్రికులు మరణించారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం కోసం భక్తులతో వెళ్తున్న ఒక బొలెరో వాహనం, రెడీ-మిక్స్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా, మృతదేహాలను ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులందరూ కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లా ఉదయి గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ఆ రాష్ట్ర హోంమంత్రి వి. అనిత ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

**NSD**

## PREZ VP PM KURNOOL ACCIDENT

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా వారు స్పందిస్తూ, ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుండి ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియాను ప్రధానమంత్రి మోదీ ప్రకటించారు. అలాగే, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.

**NSD**

## TELANGANA - AI LITERACY

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని దాదాపు 20 లక్షల మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్, పై జామ్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు 2,000 ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేసింది. 2025-26 విద్యా సంవత్సరం నుండి, 5 నుండి 9 తరగతుల విద్యార్థులకు ఎస్.సి.ఇ.ఆర్.టి-SCERT తెలంగాణ రూపొందించిన డిజిటల్ లెర్నింగ్ పాఠ్యాంశాలను బోధిస్తారు. ఈ పాఠ్యాంశాలు కేవలం ప్రాథమిక కంప్యూటర్ పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, కంప్యూటేషనల్ థింకింగ్, డిజైన్ సూత్రాలు, డిజిటల్ పౌరసత్వంపై దృష్టి సారిస్తాయి. విద్యార్థులు డేటా, నిర్ణయాత్మక వ్యవస్థలతో ప్రయోగాలు చేయడానికి వీలుగా **telangana.codemitra.org** అనే ప్రత్యేక ప్లాట్‌ఫారమ్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ కార్యక్రమ విజయం కోసం ఇప్పటికే 28,000 **మందికి పైగా ఉపాధ్యాయులకు** శిక్షణ ఇచ్చారు. వీరు ప్రతి ఏటా సుమారు 25 గంటల పాటు AI బోధనను అందిస్తారు. ఈ సందర్భంగా విద్యా శాఖ అధికారులు మాట్లాడుతూ... ఈ నమూనా ద్వారా విద్యార్థులు కేవలం సాంకేతికతను వినియోగించే వారిగా కాకుండా, కొత్తవాటిని సృష్టించే వారిగా ఎదుగుతారని చెప్పారు. 2027లో దేశ వ్యాప్తంగా AI అమలుకు భారత్ సిద్ధమవుతున్న తరుణంలో, తెలంగాణ అనుసరిస్తున్న ఈ సమగ్ర విధానం భవిష్యత్తు విద్యా వ్యవస్థకు ఒక ఆదర్శంగా నిలుస్తుంది.

**NSD**

## IRAN-NUCLEAR

ఇరాన్ తన అణు ఇంధన శుద్ధి హక్కుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి స్పష్టం చేశారు. అణుశక్తిని పొందే హక్కు అంతర్జాతీయ చట్టాలు ,అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. టెహ్రాన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బఘాయి మాట్లాడుతూ.. ఇరాన్ అణు శుద్ధి కార్యక్రమంపై పాశ్చాత్య మీడియాలో వస్తున్న ఊహాగానాలను నిరాధారమైనవిగా

కొట్టిపారేశారు. అంతర్జాతీయ చట్టం ప్రకారం గుర్తింపు పొందిన దేశపు చట్టబద్ధమైన హక్కుల విషయంలో చర్చలకు తావులేదని చెప్పారు. శాంతియుత ప్రయోజనాల కోసం అణు శుద్ధి చేసుకునే హక్కు ... ఒత్తిడి వల్ల, యుద్ధ సమయాల్లో ఉపసంహరించుకోవడం సాధ్యం కాదన్నారు.

**NSD**

**BANGLADESH FUEL CRISIS**

బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం తీవ్రరూపం దాల్చింది. రాజధాని ఢాకాతో పాటు దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద కిలో మీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇంధనం కోసం వాహనదారులు పగలు, రాత్రి తేడా లేకుండా గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. అధికారులు సరిపడా నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో సరఫరా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**NSD**

**IMD-WEATHER**

ఈరోజు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక రాష్ట్రాలలో వడగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కేరళ, మాహే, కొంకణ్, గోవా, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో ఉష్ణోగ్రత్తలు ఎక్కువగా నమోదు అవుతాయని పేర్కొంది. రాబోయే మూడు రోజుల పాటు జమ్మూ కాశ్మీర్, లడఖ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, కర్ణాటక, సిక్కిం ,ఈశాన్య రాష్ట్రాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది.

**NSD**

**FIDE**

సైప్రస్‌లో జరిగిన ఫిడే మహిళా క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ 2026 విజేతగా భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. వైశాలి నిలిచారు. 24 ఏళ్ల వైశాలి చివరి రౌండ్‌లో రష్యాకు చెందిన కత్రినా లాగ్నోను ఓడించి, మొత్తం 14 పాయింట్లకు గాను 8.5 పాయింట్లతో టైటిల్‌ను కైవసం

చేసుకున్నారు. ఈ విజయంతో, ఈ ఏడాది చివర్లో జరిగే వరల్డ్ ఛాంపియన్‌షిప్ కోసం చైనాకు చెందిన జు వెన్జున్ తో వైశాలి తలపడతారు.

**NSD**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈరోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు  జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ తో తలపడుతుంది.
కాగా నిన్న రాత్రి బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై విజయం సాధించింది.

**NSD**

**NEELAM DP-I 16.04.2026**

**PM AUSTRIA (EARLY)**

Prime Minister Narendra Modi is holding talks with Austrian Chancellor Dr. Christian Stocker in New Delhi. Both leaders will exchange views on regional and global issues of mutual interest, including cooperation in multilateral fora during their meeting. Earlier today, Mr Stocker and his wife Gerda Stocker Legenstein laid a wreath paying tribute to Mahatma Gandhi at Rajghat. This is the first visit of Chancellor Stocker to India and also first official visit to Asia.

India and Austria share warm, friendly and multi-faceted ties, rooted in shared democratic values. The successful visit of Prime Minister Modi to Austria in July 2024 substantially elevated the contemporary relations between the two countries. The visit of Chancellor Stocker also reflects the shared commitment of both countries to further deepen and expand partnership in new areas of mutual interest.

**ANKIT/BHANU/1142**

**NEELAM:: KAMINI DPP 16.04.2026**

**LS WOMEN'S RESERVATION**

The three-day special sitting of extended Budget session of Parliament commenced today. In the Lok Sabha, Union Law Minister Arjun Meghwal tried to introduce the Constitution (One Hundred and Thirty-First Amendment) Bill, 2026, and the Delimitation Bill, 2026. Home Minister Amit Shah tried to introduce the Union Territories Laws (Amendment) Bill, 2026

in the House. Congress MP KC Venugopal opposed the introduction of the Bills alleging that these will undermine the federal structure of the country. Home Minister Amit Shah strongly rebutted that Mr Venugopal can raise only technical objections to the introductions of the Bill but cannot speak on the merits of bills.

Samajwadi Party MP Akhilesh Yadav questioned the necessity to bring the Bills in such a hurried manner, saying that Census should be done first. TMC's Kakoli Ghosh Dastidar opposed the introduction of the Bills saying women's reservation is being made dependent on future delimitation exercise. Home Minister Amit Shah replied that the process of Census has begun and the government has already taken the decision to conduct the caste census.

Earlier, when the House assembled, Lok Sabha today paid tribute to legendary playback singer Asha Bhosle, who passed away in Mumbai, at the age of 92. Paying tributes, Lok Sabha Speaker Om Birla said that the remarkable career spanning more than seven decades, she made an invaluable contribution to Indian cinema and music. Mr Birla said, Asha Bhosle lent her voice to songs in numerous Indian and foreign languages, earning immense popularity and admiration. He said, in recognition of her outstanding contributions, she was honoured with the Dadasaheb Phalke Award in 2000 and the Padma Vibhushan in 2008.

The House also paid Obituary references to the passing away of its Abu Hasem Khan Choudhury, Mohsina Kidwai and Hari Narayan Rajbha. Members of the House also observed silence as a mark of respect to the memory of the departed.

**Suparna/Dipendra/Sanjeev/1155 Hrs**

**NEELAM:: KAMINI DPP 16.04.2026**

**WOMEN'S RESERVATION BILL**

BJP MP in Rajya Sabha, Medha Kulkarni has said that this is a historic moment for the new Parliament, as the Women's Reservation Bill ensures women's power in developing India. She thanked Prime Minister Narendra Modi, saying that the whole nation and women are supporting it.

**(BYTE- MEDHA KULKARNI)**

BJP MP Sandhya Ray has said that this is a historic day for women's empowerment in the country. Speaking to media outside the Parliament House Complex, Ms Ray noted that the country's feminine power will get the opportunity to be represented in the 2029 elections. She also thanked

Prime Minister Narendra Modi on behalf of the country's maternal power.
**(BYTE- SANDHYA RAY)**
**VISHNU/AKSHIT/1142 HRS**

**SHUKLA :: JAIRAJ MP-I**
**16.04.2026**

**TELANGANA - AI LITERACY**

The Telangana Government has launched a significant statewide initiative to bring artificial intelligence literacy to nearly two million students in government schools. In a strategic partnership with Amazon Future Engineer and the Pi Jam Foundation, the School Education Department today distributed 2,000 laptops to Kasturba Gandhi Balika Vidyalayas and other state-run institutions to bridge the digital divide.

Starting from the 2025-26 academic year, students in Classes 5 through 9 will engage with a structured digital learning curriculum developed by SCERT Telangana. This curriculum moves beyond basic computer literacy to focus on computational thinking, design principles, and digital citizenship. To facilitate practical application, the state has introduced a dedicated platform, telangana.codemitra.org, where students can experiment with data and decision-making systems.The program's success is underpinned by an extensive workforce development effort, with over 28,000 teachers already trained to deliver approximately 25 hours of annual AI instruction. During the launch, education officials emphasized that this model ensures students become creators rather than just consumers of technology. As India prepares for a national AI rollout in 2027, Telangana's integrated approach serves as a scalable blueprint for equitable, future-ready education
**SRINIVASM/HYDERABAD/MAIL/0732**

**SHUKLA DP-I**
**16.04.2026**

**PM - SPECIAL SESSION**

Prime Minister Narendra Modi has said that in the special session of Parliament starting today, the country is all set to take a historic step towards women's empowerment. Sharing a Sanskrit Subhashitam in a social media post, Mr Modi wrote, the respect for the country's mothers

and sisters is the respect for the nation and the country is moving forward resolutely in this direction with this very spirit.

**BHANU/0930**

**SHUKLA::SWATI** **MP-I**

**16.04.2026**

**PRESIDENT - WARDHA**

President Droupadi Murmu will visit Sevagram Ashram at Wardha in Maharashtra this morning. Mahatma Gandhi stayed at Sevagram Ashram from 1936 to 1948 and carried out all his activities during Freedom Struggle from this ashram during that period. Later in the day, President Murmu will address the 6th Convocation Ceremony of Mahatma Gandhi International Hindi University in Wardha.

**DHANANJAY WANKHEDE/WARDHA/MAIL/0653**

**SHUKLA** **DP-I**

**16.04.2026**

**PREZ VP PM KURNOOL ACCIDENT**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in the tragic road accident in Kurnool, Andhra Pradesh. In a social post, they wished for the speedy recovery of those injured. Prime Minister Narendra Modi announced an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund to the next of kin of each deceased. The injured would be given 50 thousand rupees.

**BHANU/0938**

**SHUKLA::SWATI** **MP-I**

**16.04.2026**

**KURNOOL ROAD ACCIDENT**

In Andhra Pradesh, eight pilgrims, including five women, one child and two men, were killed and several others injured in a tragic road accident near Chilakaladone village in Kurnool district early this morning.

According to police, a Bolero vehicle carrying devotees collided with a ready-mix tanker while the group was on its way to Mantralayam for the

darshan of Sri Raghavendra Swamy.

Rescue teams rushed to the spot and carried out relief operations. The injured were shifted to nearby medical facilities for treatment, while the bodies of the deceased were transported to the Government Hospital in Adoni. Preliminary information indicates that the victims were residents of Udayi village in Chikkaballapur district of Karnataka.

State Home Minister V. Anitha has expressed deep grief over the incident. She described the accident as unfortunate and directed officials to ensure immediate and better medical care for the injured. The Minister also conveyed her heartfelt condolences to the bereaved families.Further details are awaited.

**ALLU MURALI/VIJAYAWADA/MAIL/0747**

**NEELAM DP-II 16.04.2026**

**IRAN-NUCLEAR**

Iran will not compromise on its nuclear enrichment rights, the country's Foreign Ministry spokesperson, Esmaeil Baqaei has said adding that its entitlement to nuclear energy is firmly grounded in international law and the Nuclear Non-Proliferation Treaty. Addressing a press conference in Tehran, Baqaei dismissed what he described as baseless speculation in Western media regarding Iran's enrichment programme, stressing that the country's legitimate rights, as recognised under international law, are non-negotiable. He underlined that the right to peaceful enrichment is neither a favour nor a concession granted by any external power that can be withdrawn under pressure or during times of conflict. As long as Iran remains a signatory to the NPT, he said, it must be able to fully benefit from the treaty's provisions. Responding to reports about alleged enrichment-related discussions during recent Iran-US negotiations held in Pakistan, Baqaei clarified that any potential agreement must first establish a comprehensive framework. He noted that until the broader terms are settled, discussions on specifics particularly on sensitive matters involving war and peace between Iran and the United States would be premature.

**BISHAL/IANS/1100**

**SHUKLA MP-I 16.04.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heat wave conditions over Chhattisgarh, East Madhya Pradesh, Maharashtra, North Interior Karnataka and Telangana today. The Met Department also predicted hot and humid weather conditions over Andhra Pradesh, Coastal Karnataka, Gangetic West Bengal, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal today. Similar conditions are likely to prevail in Kerala, Mahe, Konkan, Goa and Gujarat.

Meanwhile, thunderstorms accompanied by lightning and gusty winds are expected over Jammu, Kashmir, Ladakh, Gilgit, Baltistan, Muzaffarabad, Sub Himalayan West Bengal and Sikkim. In Northeast India, the IMD has predicted similar conditions over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, and Tripura.

**BHANU/0634**